# ఉద్యమంలో యువకుల పాత్ర కీలకం



ఎమ్మెల్యే సురేందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాగిరెడ్డిపేట మండలం తాండూర్ గ్రామ యువకులు

- వారితోనే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సురేందర్
- బీఆర్ఎస్‌లోకి పలువురి చేరిక
- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జాజాల

ఎల్లారెడ్డి/ సదాశివనగర్/గాంధారి, నవంబర్ 14: ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో యువకులే కీలకంగా వ్యవహరించారని, వారితోనే తెలంగాణ సాధించామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్ గ్రామంలో పలువురు యువకులు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరగా.. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువకులు రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మరోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలని కోరారు. జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కాశీ నారాయణ, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, నాయకులు రాజిరెడ్డి, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ మండలంలోని తుక్కోజివాడి మాజీ సర్పంచ్ మధుపట్ల సునందా నవీన్ రావు(బీజేపీ)తో పాటు గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు 20 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే సురేందర్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సదాశివనగర్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ నాయక్, సర్పంచ్ రాజమణి పీరయ్య, ఎంపీటీసీ మధుపట్లు జయశ్రీ రమేశ్ రావు, ఉప సర్పంచ్ సంగారావు, విండో డైరెక్టర్ భాస్కర రావు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రాజు, నాయకులు వెంకట్, విఠల్, జయంత్‌రావు, హన్మంత్ రావు, కిషన్ రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

గాంధారి మున్నూరుకాపు సంఘాల సభ్యులు, చద్మల్ తండాకు చెందిన లబాన్ లంబాడీలు ఎమ్మెల్యే సురేందర్‌కు మద్దతు తెలిపారు. లబాన్ లంబాడీలతో కలిసి ఎమ్మెల్యే సురేందర్ సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో గాంధారి సర్పంచ్ సంజీవ్, విండో చైర్మన్ పెద్ద బూరి సాయికుమార్, ఎంపీటీసీ పత్తి శ్రీనివాస్, పత్తి లింగం, పత్తి సాయిలు తదితరులు పాల్గొన్నారు. బిట్ల గంగయ్య, ఆకుల బాలకిషన్ కలిసి రూ.25వేల విరాళాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు.



తుక్కోజివాడి మాజీ సర్పంచ్, గ్రామస్తులు



సురేందర్‌కు రూ.25వేల విరాళాన్ని అందజేస్తున్న బిట్ల గంగయ్య, ఆకుల బాలకిషన్

# సీఎం సభకు తరలిరావాలి

### ఎమ్మెల్యే జాజాల సురేందర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎల్లారెడ్డి, నవంబర్ 14: ఎల్లారెడ్డిలో బుధవారం జరుగనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు కార్యకర్తలు తరలిరావాలని, ప్రతి గ్రామం నుంచి వందలాది మంది వచ్చే విధంగా కృషి చేయాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. ఎల్లారెడ్డిలో మంగళవారం ఏర్పాటు చేసిన మండల స్థాయి బూత్ ఇన్‌చార్జిలు, నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి సభకు ప్రజలు వచ్చే విధంగా నాయకులు, కార్యకర్తలు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారు స్వచ్ఛందంగా సభకు వచ్చేవిధంగా చూడాలన్నారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి ఐదు వందలకు తక్కువ కాకుండా ప్రజలు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు ప్రతాప్‌రెడ్డి, కాశీ నారాయణ, కుడుముల సత్యం, జలంధర్ రెడ్డి, ఊషాగౌడ్, మనోహర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, రాజిరెడ్డి, ప్యాలాల రాములు, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి, పలువురు నాయకులు, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## 50వేల మంది కూర్చునేలా..

ఎల్లారెడ్డిలో నేడు(బుధవారం) నిర్వహించనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ సభా ఏర్పాట్లను ఎమ్మెల్యే జాజాల సురేందర్ మంగళవారం పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ పనులను ఆయన రోడ్లు భవనాల శాఖ డీఈఈ నారాయణను అడిగి తెలుసుకున్నారు. సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన డయాస్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. సభకు సుమారు 50 వేల మంది వస్తారని, వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఇన్‌చార్జి నునుగొండ శ్రీనివాస్‌కు సూచించారు. డయాస్‌కు సమీపంలో వీఐపీలకు కుర్చీలు, విలేకరులు, మీడియా పాయింట్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అన్నారు. జడ్పీటీసీ ఊషాగౌడ్, చైర్మన్ కుడుముల సత్యనారాయణ, ప్రశాంత్ గౌడ్, నీల కంఠం, పృథ్వీ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ..

ఎల్లారెడ్డిలో సీఎం సభా ప్రాంగణాన్ని ఎస్పీ సింధూశర్మ పరిశీలించారు. హెలిప్యాడ్, సభా ప్రాంగణం, ఆరు పార్కింగ్ స్థలాలను పరిశీలించిన ఆమె.. పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఎల్లారెడ్డి, బాన్సువాడ డీఎస్పీలు శ్రీనివాస్, జగన్నాథరెడ్డి, ఎల్లారెడ్డి సీఐ శ్రీనివాస్, ఆర్అండ్‌బీ డీఈఈ నారాయణ తదితరులు ఉన్నారు.

## సీఎం సభకు భారీ బందోబస్తు

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 14: ఎల్లారెడ్డి పట్టణంలో బుధవారం నిర్వహించే సీఎం బహిరంగ సభకు భారీ పోలీసు బందోబస్తును నిర్వహిస్తున్నారు. ఈమేరకు మంగళవారం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఒక అడిషనల్ ఎస్పీ, ఆరుగురు డీఎస్పీలు, 17మంది సీఐలు, 46 మంది ఎస్సైలతో కలుపుకొని మొత్తం 522 మంది సిబ్బంది విధుల్లో పాల్గొననున్నారు. కామారెడ్డి, కరీంనగర్, రాజన్న సిరిసిల్లా జిల్లాలకు చెందిన పోలీసులు విధులను నిర్వహించనున్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 14: తుఫ్రాన్‌లో నేడు(బుధవారం) నుంచి నిర్వహించే 33వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖోఖో చాంపియన్ షిప్ పోటీలకు మండలంలోని గండిమాసానిపేట్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు అతీఖుల్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లింగంపేట్ మండల పరిధిలోని భవానీపేట్ గ్రామంలో 12 రోజుల పాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ శిబిరంలో గండిమాసానిపేట్ పాఠశాలకు చెందిన సరోజ, మమత, భూలి, శ్రావణ్ ఉత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని అన్నారు. విద్యార్థులను హెచ్‌ఎం రాజులు, ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు అభినందించారు.

## సహకార వారోత్సవాలు ప్రారంభం

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 14: ఎల్లారెడ్డి సొసైటీ కార్యాలయంలో మంగళవారం సహకార వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జెండాను ఎగురవేశారు. 21వ తేదీ వరకు నిర్వహించనున్న వారోత్సవాల సందర్భంగా రైతు సంక్షేమ కార్యక్రమాలు, సహకార బ్యాంకులు ఇస్తున్న రుణాలు, రాయితీలపై అవగాహన కల్పిస్తామని సొసైటీ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సీఈవో విశ్వనాథం, సిబ్బంది మల్లయ్య, సాయిబాబా, సత్యనారాయణ, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

గాంధారి, నవంబర్ 14: గాంధారి సింగిల్ విండో ఆధ్వర్యంలో మండలంలోని చద్మల్ తండాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని విండో సిబ్బంది బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విండో సిబ్బందితో పాటు రైతులు తదితరులు ఉన్నారు.

## బైక్ దగ్ధం

తాడ్వాయి, నవంబర్ 14: మండలంలోని నందివాడకు చెందిన బక్క గణేశ్ బైకును సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు దగ్ధం చేశారు. గణేశ్ ఇంటి ముందర బైక్‌ను రాత్రి పార్క్ చేసి నిద్రించాడు. మంగళవారం ఉదయం చూసేసరికి బైక్ కాలిపోయి ఉంది. బైక్ విలువ రూ.60 వేల వరకు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి



మొక్కను నాటుతున్న న్యాయమూర్తి అనిత

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 14: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దానికి చేరుకునేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఎల్లారెడ్డి న్యాయమూర్తి అనిత అన్నారు. ఎల్లారెడ్డిలోని మోడల్ స్కూల్‌లో మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా న్యాయచైతన్య సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలు బాగా చదివి ప్రయోజకులు కావాలని, చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. బాలికలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు తెలుపాలన్నారు. సమావేశం అనంతరం మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ సాయిబాబాతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. వైస్ ప్రిన్సిపాల్ శశిశంకర్, ఉపాధ్యాయులు నాగరాజు, శ్రీనివాస్, అంజిలప్ప, స్రవంతి, లక్ష్మీనర్సయ్య, గంగాప్రసాద్, భాగ్యలక్ష్మి, శివాజీ, అజయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఎన్నికల ప్రచారం



చందాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సదాశివనగర్/తాడ్వాయి, నవంబర్ 14: ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా జాజాల సురేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. యాచారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఐదు తండాల గిరిజనులు ఎమ్మెల్యే సురేందర్‌కు పూర్తి మద్దతు ప్రకటించారని బీఆర్ఎస్ రాష్ట్ర గిరిజన నాయకుడు శ్రీనివాస్ నాయక్ తెలిపారు. మర్కల్‌లో బీఆర్ఎస్ ప్రచార రథాన్ని నాయకులు ప్రారంభించి ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరించారు.

తాడ్వాయి మండలంలోని చందాపూర్, కరడ్‌పల్లి, దేమికలాన్, ఎండ్రియాల్, తాడ్వాయి, బ్రాహ్మణపల్లి, కన్‌కల్ గ్రామాల్లో నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.